# కాంగ్రెస్‌ను నమ్మితే అధోగతే



చొప్పదండి నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్, పక్కన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, ఎమ్మెల్యే రవిశంకర్

- కర్ణాటకలో ఇచ్చిన హామీలకే దిక్కులేదు
- అక్కడ మోసం చేసినట్టే ఇక్కడ చేస్తుంది
- భవిష్యత్తు బాగుండాలంటే తెలంగాణ కేసీఆర్ చేతుల్లోనే ఉండాలి
- మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలి
- సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో దీవించాలి
- చొప్పదండి నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో మంత్రి గంగుల కమలాకర్

కార్పొరేషన్, అక్టోబర్ 28 : ఎన్నికల హామీలతో మోసకారి కాంగ్రెస్‌ను నమ్మవద్దని, నమ్మి ఓటు వేస్తే అధోగతి తప్పదని చొప్పదండి నియోజకవర్గ ప్రచార ఇన్‌చార్జి, మంత్రి గంగుల కమలాకర్ హెచ్చరించారు. ఆరు గ్యారెంటీలు అని ఆ పార్టీ మభ్యపెడుతున్నదని, నమ్మితే మునుగుడు ఖాయమన్నారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ చేత్తులెత్తేసిందని, అక్కడ ప్రజలను మోసం చేసినట్టే ఇక్కడ కూడా మోసం చేస్తుందని విమర్శించారు. కేసీఆర్ చేతుల్లోనే తెలంగాణ సురక్షితంగా ఉటుందని, బీఆర్ఎస్‌కు ఓటు వేయకపోతే భవిష్యత్తు పిల్లల బతుకుల్లో మట్టి కొట్టినట్లే అవుతుందన్నారు. కరీంనగర్‌లోని గంగాధర జడ్పీటీసీ పుల్కం అనురాధ నర్సయ్య నివాసంలో శనివారం చొప్పదండి నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్‌తో కలిసి మంత్రి గంగుల హాజరై, మాట్లాడారు. చొప్పదండి ఇన్‌చార్జిగా అధినేత కేసీఆర్ తనకు గొప్ప అవకాశం ఇచ్చారని చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి పరుగులు తీసిందని, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 56 ఏళ్ల క్రితం తమ తాతలు తప్పు చేస్తే మన తరాలు తీవ్ర నష్టపోయాయని, సాగునీరు లేక పని లేక విదేశాలకు వలసపోయే పరిస్థితులను చూశామన్నారు. సమైక్యాంధ్రలో ఆంధ్రల్లో వరదల్లో కొబ్బరిచెట్లు పోతే నాయకులంతా తరలివెళ్లి నష్టపరిహారం అందించే వారని, కానీ, తెలంగాణ వరి నారు ఎండిపోతే పట్టించుకునే దిక్కు ఉండేదని కాదన్నారు. గోదారి గతంలో ధవళేశర్వం వద్దే ఆగేదని, ఇప్పుడు కాళేశ్వరం వద్ద ఆగడంతో ప్రతి ఏకరాకు సాగునీరు అందుతుందన్నారు. ఇప్పుడు ప్రపంచమే తెలంగాణ వైపు చూసే పరిస్థితి వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో పెరిగిన సంపదను తెలంగాణ జిల్లాలకు పంచుతున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే తెలంగాణ సీఎం కేసీఆర్ చేతుల్లోనే ఉండాల్సినా అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రకటన మొదటి సారి జరిగినప్పుడు ఆంధ్రలోని టీడీపీ, కాంగ్రెస్ నాయకులంతా ఏకమైన అడ్డుకున్నారని, అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి తెలంగాణ వస్తే గుడ్డిదీపం అవుతుందన్నారని గుర్తు చేశారు. ఆ కిరణ్‌కుమార్ ఇప్పుడు బీజేపీ ముసుగులో హైదరాబాద్‌లో ఉన్నారని, ఆయనకు ఇక్కడ ఏం పని అని నిలదీశారు. గుంటూర్‌లోనే, విజయవాడలో ఎందుకు ఉండడం లేదన్నారు. షర్మిల ఎందుకు ఇక్కడ తిరుగుతుందని, కేవీపీకి ఏం సంబంధం అని ప్రశ్నించారు. అదే మనం గుంటూరు పోయి రాజకీయం చేయనిస్తారని ప్రశ్నించారు. ఏదో విధంగా కేసీఆర్ ఓడిపోతే తీసుకెళ్లి మళ్లీ తెలంగాణను ఆంధ్రలో కలపాలన్న కుట్రలు సాగుతున్నాయన్నారు. 1956లో కుట్రలు జరిగాయని, మళ్లీ జరిగితే ఇక్కడ సంపద, కరెంటు, బొగ్గు, నీరు తరలించుకుపోతారని దుయ్యబట్టారు. తెచ్చుకున్న తెలంగాణ మన చేతుల్లోనే ఉండాలన్నారు. పోరాడి సాధించుకున్న మన రాష్టాన్ని కాపాడుకోవాలంటే ఆచితూచి ఓటు వేయాల్సినా అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేసి చొప్పదండిలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో చొప్పదండి నియోజకవర్గ ముఖ్య నాయకులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, ప్రేంసాగర్‌రావు, ఎనుగు రవీందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, తిరుమల్‌రావు, మధుకర్, నాయకులు, ముఖ్యకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్‌కు బలం

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమమే పార్టీకి కొండంత బలం. బీఆర్ఎస్‌కు బలమైన కార్యకర్తల శక్తి ఉన్నది. ప్రభుత్వం చేపట్టిన పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణలో కొనసాగుతున్నది. ఇప్పటికే అనేక సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేశాం. యువత, మహిళలు, ప్రజలందరు కూడ బీఆర్ఎస్‌కు అండగా ఉన్నరు. వారిని కలుసుకొని మన పథకాలపై వివరించాల్సినా అవసరం ఉన్నది. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్తలు బలంగా కృషి చేయాలి. రాష్ట్రానికి టాక్సల నుంచి వచ్చే ఆదాయం గత పదేళ్లలోనే మూడింతలు పెరిగింది. ఇప్పటికే పెద్ద ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తి చేసింది. రాష్ట్రానికి వస్తున్న ఆదాయం వచ్చే ఐదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు పెడుతం. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని అందరు కలిసి గెలిపించుకోవాలి. ఇప్పటికే పట్టణాలు, నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఏటా నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తున్నది. రాబోయే రోజుల్లో మరింతగా నిధులు పెరిగే అవకాశమున్నది. మూడోసారి సీఎంగా కేసీఆర్‌ను నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేసి అభ్యర్థులను గెలిపించాలి.

**- బోయినపల్లి వినోద్‌కుమార్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు**

# బడుగుల జీవితాలను మార్చే పార్టీ బీఆర్ఎస్



కాంగ్రెస్ కార్యకర్తకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రసమయి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్
- శంకరపట్నం మండలం మెట్‌పల్లిలో ప్రజా ఆశీర్వాద సభ

శంకరపట్నం, అక్టోబర్ 28: పేద, బడుగు, బలహీన వర్గాల బతుకులు మార్చే పార్టీ బీఆర్ఎస్ అని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. శనివారం రాత్రి మెట్‌పల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ, రాజకీయాల్లో విజన్ ఉన్న నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ మహిళా సంక్షేమానికి చేసిందేమీ లేదన్నారు. 6 గ్యారంటీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకే అసలు గ్యారంటీ లేదన్నారు. కేసీఆర్ పాలనలో అన్ని రంగాల్లో మహిళలకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. నేడు గ్రామ గ్రామాన కమ్యూనిటీ భవనాలు, సీసీ రోడ్లతో పల్లెలు కళకళలాడుతున్నాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి తనను గెలిపంచాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోరె శ్రీనివాస్‌తో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్, సర్పంచ్ వంగల సరోజన, ఏఎంసీ వైస్ చైర్మన్ వీరస్వామి, ప్యాక్స్ చైర్మన్లు తిరుపతిరెడ్డి, సంజీవరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో బీజేపీకి గట్టి షాక్



రాజారాంపల్లిలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి, ధర్మపురి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

- బీఆర్ఎస్‌లోకి వెల్గటూర్ ఉమ్మడి మండలాధ్యక్షుడు తంగళ్లపల్లి చక్రపాణి
- 300 మంది అనుచరులతో కలిసి చేరిక
- కండువా కపి ఆహ్వానించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్, అక్టోబర్ 28: ధర్మపురి నియోజకవర్గంలో బీజేపీకి గట్టి షాక్ తగిలింది. బీజేపీ వెల్గటూర్ ఉమ్మడి మండలాధ్యక్షుడు తంగళ్లపల్లి చక్రపాణి బీఆర్ఎస్‌లో చేరారు. వారం రోజుల కిందే బీజేపీకి రాజీనామా చేసిన చక్రపాణి, శనివారం రాజారాంపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో తన 300 మంది అనుచరులతో కలిసి మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు బీజేపీని నమ్మే పరిస్థితిలో లేరని, ఆ పార్టీ పనైపోయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు అధికార దాహం ఎక్కువైందని, అందుకే దొంగ హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నదని దుయ్యబట్టారు. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా రాష్ట్రంలో వచ్చేది మన కేసీఆర్ ప్రభుత్వమే.. అభివృద్ధి చేసేది మనమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ రాష్ట్రాన్ని, దేశాన్ని ఏండ్లకేండ్లు పాలించి ఏం చేసిందని, ఇప్పుడు గ్యారెంటీలంటూ కొత్త ఎత్తుగడలు వేస్తున్నదని, కానీ వారి పప్పులు తెలంగాణలో ఉడకవని స్పష్టం చేశారు. అలాగే సంకెనపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లోని కాంగ్రెస్, బీజేపీ నాయకులు మరో 400 మంది మంత్రి కొప్పుల సమక్షంలో పార్టీలో చేరారు. ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు సింహాచలం జగన్, చలూర్లి రాంచందర్‌గౌడ్, ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్, సర్పంచ్ మారం జలేందర్‌రెడ్డి, కంది లావణ్య-విష్ణుమూర్తి, ముల్కల్ల గంగారాం, నాయకులు గూడ రాంరెడ్డి, ఏలేటి చంద్రారెడ్డి, జీరెడ్డి మహేందర్‌రెడ్డి, మూగల సత్యం, మారం జగన్‌మోహన్‌రెడ్డి, ఎండీ రియాజ్, పడిదం మొగిళి, బిడారి తిరుపతి, రామగిరి మల్లేశ్, రమేశ్, కూస మధుకర్, నారాయణ, వెంకటేశ్, కాటు రవి, రవిందర్, అనిల్, రాజు ఉన్నారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ • హుస్నాబాద్ మండలంలో ప్రచారం



మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్, పక్కన ఎన్నికల ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి

హుస్నాబాద్/హుస్నాబాద్ రూరల్, అక్టోబర్ 28: హుస్నాబాద్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి తనను ఆశీర్వదించి గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ ప్రజలను కోరారు. హుస్నాబాద్ మండలం తోటపల్లి, గాంధీనగర్, మడద, రాములపల్లి, మాలపల్లి, పొట్లపల్లి, బంజేరుపల్లి, కూచనపల్లి, పందిల్ల గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డితో కలిసి ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మాట్లాడుతూ, హుస్నాబాద్ నియోజకవర్గంలో తొమ్మిదేండ్లలో రూ.9వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేయడంతో పాటు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించినట్లు చెప్పారు. ఒక్కో గ్రామానికి కనీసం రూ.60 లక్షలు మంజూరు చేయించి డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. పల్లె ప్రగతితో పల్లెలన్నీ బాగుపడ్డాయన్నారు. నియోజకవర్గ ప్రజలు మరోసారి గెలిపిస్తే గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అర్హులందరికీ గృహలక్ష్మి, దళితబంధు, బీసీ బంధు అమలు చేస్తామని చెప్పారు.

### *సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం*

కారు గుర్తుకే ఓటేసి వొడితల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి, ఎన్నికల ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి ప్రజలను కోరారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఆసరా పింఛన్లు, సాగునీటి ప్రాజెక్టులను నిర్మించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీలు చెప్పే మాయమాటలు విని ఓటును దుర్వినియోగం చేసుకుంటే వచ్చే ఐదేండ్లలో ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, ఎంపీపీ లకావత్ మానస, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజినీ-తిరుపతిరెడ్డి, ఎన్ఎల్‌సీఎఫ్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వంగ వెంకట్రాంరెడ్డి, సర్పంచులు దుండ్ర భారతి, పోలవేని లత, దేవసారి సుశీల, గంగం మదన్‌మోహన్‌రెడ్డి, బాలస్వామి తిరుమల్‌రెడ్డి, గీకురు రాజేశ్వరి, కేసిరెడ్డి రాంచంద్రారెడ్డి, తోడేటి రమేశ్, ఎంపీటీసీ పిట్టల నవ్య, బీఆర్ఎస్ నాయకులు రాంగోపాల్‌రావు, కొండల్‌రెడ్డి, కొడముంజ రమేశ్, రాజేశ్వర్‌రావు, క్రాంతిరెడ్డి, రమేశ్‌నాయక్, గంధె చిరంజీవి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోగుల సత్యం, సటికం సంపత్, రాజశేఖర్, గీకురు శ్రీనివాస్, కాటం శ్రీనివాస్, చింతకింది వెంకటస్వామి, చేతన్, గూల్ల పైడి, బొమ్మగాని ఎల్లాగౌడ్, అనుమండ్ల రాజిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.